మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి

- జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే
- బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు
- గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే

నిజాంసాగర్, నవంబర్ 23: తాను ఈ ప్రాంతానికి చెందిన వాడినని, మరోసారి ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హన్మంత్‌షిండే అన్నారు. మండలంలోని పెద్ద ఆరేపల్లి గ్రామస్తులందరూ ఎమ్మెల్యే షిండే సమక్షంలో గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా షిండే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తాను ఈ నియోజకవర్గ బిడ్డనని, దీంతో ఈ ప్రాంతంపై పూర్తి అవగాహన ఉన్నదని అన్నారు. పదేండ్ల కాలంలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేశానని చెప్పారు. మరోసారి గెలిపిస్తే ఇంకా అభివృద్ధి చేస్తానని భరోసా ఇచ్చారు. ఇప్పటికే జరిగిన అభివృద్ధిని చూసి ఇతర పార్టీల వారు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వారు అమలుకు సాధ్యం కాని హామీలను ఇస్తూ ఓటర్లను మభ్య పెడుతున్నారని ధ్వజమెత్తారు. కర్ణాటకలో అధికారం చేపట్టిన కాంగ్రెస్.. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. పార్టీలో చేరిన వారు కష్టపడి పనిచేయాలని, తగిన ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. క్యాక్రమంలో సీనియర్ నాయకుడు దుర్గారెడ్డి, వైస్ ఎంపీపీ మనోహర్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, డీసీసీబీ మాజీ డైరెక్టర్ మోహన్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ మోహన్‌రెడ్డి, నాయకులు నారాయణ, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే షిండే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన పెద్ద ఆరేపల్లి గ్రామస్తులు

హన్మంత్ షిండేను ఆశీర్వదించండి

జడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు

నిజాంసాగర్, నవంబర్ 23: జుక్కల్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి హన్మంత్‌షిండే ఈ నియోజకవర్గానికి చెందిన వ్యక్తి అని, ఆయన ఈ ప్రాంతానికి గుండెకాయలాంటి వాడు అని జడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు అన్నారు. మహ్మద్‌నగర్ మండలంలోని సింగీతం, తెల్గాపూర్ గ్రామాల్లో గురువారం నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ ప్రజారంజకమైన పథకాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తున్నారని, దీంతో యావత్ దేశం తెలంగాణ వైపు చూస్తున్నదని అన్నారు. కారు గుర్తుకు ఓటేసి మరోసారి హన్మంత్‌షిండేను గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తారని చెప్పారు. ఆయన వెంట సొసైటీ చైర్మన్ వాజిద్‌అలీ, సర్పంచులు, నాయకులు లావణ్య, శ్రీధర్‌రెడ్డి, శైలజ, నారాయణ, కాశయ్య, మహేందర్ తదితరులు ఉన్నారు.

తెల్గాపూర్‌లో మాట్లాడుతున్న జడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు

నేడు ఎల్లారెడ్డిలో మంత్రి హరీశ్‌రావు రోడ్ షో

ఎల్లారెడ్డి రూరల్, నవంబర్ 23: ఎల్లారెడ్డి పట్టణంలో శుక్రవారం రాష్ట్ర మంత్రి తన్నీరు హరీశ్‌రావు రోడ్ షో ఉంటుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జలంధర్ రెడ్డి గురువారం ఒక ప్రకటలో తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు ఎల్లారెడ్డి గాంధీచౌక్ నుంచి నిర్వహించే భారీ రోడ్ షోలో మంత్రి పాల్గొంటారని పేర్కొన్నారు. రోడ్ షోకు నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

జూనియర్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

ఎల్లారెడ్డి రూరల్, నవంబర్ 23: ఎల్లారెడి పట్టణంలోని మైనారిటీ గురుకుల కళాశాలలో ఎకనామిక్స్ లెక్చరర్ పోస్టుకు అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ మసూద్ అలీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఇంటర్‌లో మూడేండ్ల బోధన అనుభవం కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఎంఏ ఎకనామిక్స్‌తోపాటు బీఈడీ పూర్తి చేసినవారు అర్హులని తెలిపారు. ఈనెల 27 చివరి తేదీ సాయంత్రం నాలుగు గంటల వరకు దరఖాస్తులను కళాశాలలో అందజేయాలని సూచించారు. పూర్తి వివరాలకు 8328123773 సెల్ నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

బిందర్ మందిరంలో వసంతోత్సవం

హారతి ఇస్తున్న మహిళలు

ఎల్లారెడ్డి రూరల్, నవంబర్ 23: కార్తికమాస ఏకాదశి తిథి సందర్భంగా ఎల్లారెడ్డి పట్టణంలోని బిందర్ (విఠలేశ్వర ఆలయం) మందిరంలో ఆలయ ధర్మకర్త వంగపల్లి నాగభూషణం, పూజారి జోషి ప్రణయ్ పంతులు ఆధ్వర్యంలో గురువారం వసంతోత్సవాన్ని నిర్వహించారు. ఆలయంలో కాకడహారతి, స్వామివారికి మంగళస్నానం, అభిషేకాలు, అర్చనలు, దివ్య అలంకరణ, విష్ణు సహస్రనామ పారాయణం, మంగళహారతి, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో జోషి కృష్ణకార్తీక్, వంగపల్లి కాశీనాథ్, పట్టణానికి చెందిన పలువురు మహిళా భక్తులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను వివరిస్తూ జోరుగా ప్రచారం

మాట్లాడుతున్న బిచ్కుంద ఎంపీపీ అశోక్‌పటేల్, నాయకులు

బిచ్కుంద, నవంబర్ 23: ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ బీఆర్ఎస్ నాయకులు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మండలంలోని రాజాపూర్, దోమగండి తండాలో ఎంపీపీ అశోక్ పటేల్, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగ్‌నాథ్ పటేల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్‌రావు దేశాయ్, ఉద్యమ నాయకుడు సాయిలు, రైతుబంధు సమితి మండల కన్వీనర్ బస్వరాజ్ పటేల్ తదితరులు ఎమ్మెల్యే షిండే తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతోపాటు మరోసారి అధికారంలోకి వస్తే చేపట్టే పథకాలను గ్రామస్తులకు వివరించారు. ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటేసి హన్మంత్‌షిండేను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో వారితోపాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'మోగింది నగారా' పాటల సీడీ ఆవిష్కరణ

కామారెడ్డి, నవంబర్ 23: ప్రముఖ కవి, రచయిత ఎనిశెట్టి గంగాప్రసాద్ రాసి నిర్మించిన ఓటరు చైతన్య గీతాల పాటల సడీ 'మోగింది నగారా'ను గురువారం ఆవిష్కరించారు. కామారెడ్డిలోని సీనియర్ సిటిజన్స్ ఫోరం కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీడీని సీనియర్ సిటిజన్స్ ఫోరం ప్రధాన కార్యదర్శి రాజన్న, తెలంగాణ రచయితల వేదిక జిల్లా అధ్యక్షుడు గఫూర్ శిక్షక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఓటర్లను చైతన్య పరిచేందుకే ఈ గీతాలను రూపొందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ రచయితల వేదిక ప్రధాన కార్యదర్శి మోహన్‌రాజ్, గాయకులు సంధ్య, మంజుల, సీనియర్ సిటిజన్స్ ఫోరం బాధ్యులు పాల్గొన్నారు.

సీడీని ఆవిష్కరిస్తున్న సీనియర్ సిటిజన్స్ ఫోరం బాధ్యులు

నేడు సైన్స్ కాంగ్రెస్ జిల్లా స్థాయి పోటీలు

కామారెడ్డి, నవంబర్ 24 : జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ పోటీలను నర్సన్నపల్లిలోని విద్యానికేతన్ పాఠశాలలో శుక్రవారం నిర్వహించనున్నట్లు డీఎస్వో సిద్ధిరాంరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. చిన్నారులను శాస్త్ర సాంకేతిక రంగాల్లో ప్రోత్సహించి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడానికి భారత ప్రభుత్వం ఏటా జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ పోటీలను నిర్వహిస్తున్నదని పేర్కొన్నారు. విద్యార్థులు తమ ప్రాజెక్టులతో ప్రదర్శనకు రావాలని, అందుకు ఉపాధ్యాయులు వారిని సిద్ధం చేయాలని సూచించారు.

సీఎం కేసీఆర్‌ను గెలిపించాలని నాయకుల ప్రచారం

దోమకొండ/బీబీపేట్, నవంబర్ 23: దోమకొండతోపాటు లింగుపల్లి, అంబారీపేట్, ముత్యంపేట్, గొట్టిముక్కుల, అంచనూర్ తదితర గ్రామాల్లో గురువారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. కార్యక్రమాల్లో ఆయాగ్రామాల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీబీపేట్‌తోపాటు యాడారం, కోనాపూర్, మాందాపూర్, శివారు రాంరెడ్డిపల్లి, తుజాల్‌పూర్, మాల్కాపూర్, శేరీ బీబీపేట, ఉప్పర్‌పల్లి, ఇస్సానగర్ తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్‌ను గెలిపిస్తే.. నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు.

దోమకొండలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు